# 8

# క్రీస్తు సంపూర్ణత పౌలు చిత్రీకరణము, 1

## కొలొస్సయులకు 2:8, 9

ఈ పత్రికను వ్రాయుటకు ప్రారంభించినప్పుడు కొలొస్సయులకు తన అభివందనములు తెలియజేసిన తదుపరి, యేసు గొప్పతనము మరియు వారు ఆయన ద్వారా పొందిన ఆధ్యాత్మిక శుద్ధీకరణము గూర్చి పౌలు వారికి తెలియజెప్పాడు. వారి మేలు నిమిత్తమై ఆయన యేసునకు వ్యక్తిగతముగా చేసిన పరిచర్య గూర్చి పేర్కొనుట ద్వారా పౌలు వారిని ప్రోత్సాహింపవలెననియే వెదకుచుండెను. బుద్ధి జ్ఞానముల సర్వసంపదలు క్రీస్తునందే లభ్యమగుచున్నందునుబట్టి, వారు ఇతర బోధకుల వెంబడి వెళ్లుట గూర్చి ఆయన వారిని హెచ్చరించాడు.

కట్టబడుటకు ఉపయోగపడు పునాది గూర్చిన ఇట్టి నేపథ్యమును సమకూర్చిన తరువాత, యేసు ప్రాముఖ్యత గూర్చి పౌలు నొక్కివక్కాణించుచు ముందుకు సాగాడు. కొలొస్సయులు క్రీస్తునందు సంపూర్ణులై యుండిరి, ఏలయనగా వారి పాపిష్ఠి గతము ఆయన ద్వారా తొలగింపబడినది. వారు ఆధ్యాత్మికముగా మృతిచెందినవారై యుండిరి, కానీ వారు బాప్తిస్మము పొందుచుండిన సమయంలో యేసు మరణపునరుత్థానములలో పాలుపంచుకొనుటనుబట్టి ఇప్పుడు సజీవులై, క్షమింపబడినవారై యున్నారు. వారి నూతన జీవితములను ఏలుచుండువాడు, యేసే; వారు ఆయనకు లోబడవలసి యుండినది, ఏలయనగా ఆయన వారి అతిక్రమములను క్షమించి, వారికి విరోధముగా నుండిన ధర్మశాస్త్రమును తుడిపివేసాడు. వారు ధర్మశాస్త్రము లోని శాసనములను అనుసరించకూడదు, ఏలయనగా వారికి అవి అడ్డముగా లేకుండునట్లు ఆయన వాటిని ఎత్తివేసాడు; వారు లోకము యొక్క మూలపాఠములకు లోబడకూడదు, ఏలయనగా ఇప్పుడు వారి ఆధ్యాత్మికాభివృద్ధికి అవి సమకూర్చగలదేమియు లేదు.

### మనుష్యుల బోధల చేత చెరపట్టుకొని పోబడకుండుటకైన హెచ్చరిక (2:8)

**8 ఆయనను అనుసరింపక మనుష్యుల పారంపర్యాచారమును, అనగా ఈ లోకసంబంధమైన మూలపాఠములను అనుసరించి మోసకరమైన నిరర్థక తత్వ జ్ఞానముచేత మిమ్మును చెరపట్టుకొని పోవువాడెవడైన ఉండునేమో అని జాగ్రత్తగా ఉండుడి.**

**"మోసకరమైన నిరర్థక తత్వ జ్ఞానము చేత మిమ్మును చెరపట్టుకొని పోవువాడెవడైన ఉండునేమో అని జాగ్రత్తగా ఉండుడి" (2:8)**

కొలొస్సయులు వారి విశ్వాసమును కట్టుకొనిన సుస్థిరమైన గట్టి పునాది యేసే అని 7 వచనం రూఢిపరచిన తరువాత, వారు ఎవని చేతనైనను ఇతర బోధల వైపు నడిపింపబడకూడదని పౌలు వారిని హెచ్చరించుటకు మొదలుపెట్టాడు. **జాగ్రత్తగా ఉండుడి** ... (*blepete,* అక్షరాలా, "చూడుము"),[1] అని వ్రాయుట ద్వారా, వారికి స్పష్టముగా

తెలియునట్లు పౌలు ఒక హెచ్చరిక జెండాను ఎగురవేయుచుండెను. సత్యము దూరమగునట్లు పథభ్రష్టులగుటలోను, ఆకర్షణీయమైన బోధల చేత చెరగాపట్టుకొని పోబడుటలోను గల అపాయము వాస్తవానికి చాలా నిజమైనదై యుండినది.

**ఎవడైనను** అను పదము గ్రీకు పదము *mē tis* యొక్క అనువాదమై యున్నది. అది సర్వసాధారణంగా పేరు లేదా పేర్లు పేర్కొనబడని వారిని సూచించును. అనేక సందర్భములలో, KJVలో, అది "కొందరు" అని అనువదింపబడినది (ఉదా।। మత్తయి 9:3). సంఘ సభ్యులకు లౌకిక జ్ఞానమును ఉపదేశించుట ద్వారా వారు సత్యము నుండి తొలగిపోవునట్లు వారిని ఒప్పించుటకు కొలొస్సీ సమాజములోనివారే కొందరు ఉపదేశకులు ప్రయత్నించుచుండిరని బహుశా పౌలుకు తెలిసియుంటుంది. లేదా ఆయనకు బయలుపరచబడి యుంటుంది.

**చెరగా** (*sulagōgeō*) పట్టుకొని పోబడుట అనగా, ఒకడు బంధీగా కాలినడకన తీసికొనిపోబడుట అని అర్థము. ఈ గ్రీకు పదము క్రొత్త నిబంధనలో ఇచ్చట మాత్రమే కనబడును. దీనికి ప్రాథమికముగా, "కొల్లసొమ్మును ఎత్తుకొనిపోవుట ద్వారా ఆధీనములోనికి తీసికొనుట, చెరగా చేసికొను, దొంగిలించు ... ఎవరో ఒకరిని సత్యము నుండి తప్పుడు సిద్ధాంతములు/బోధలు అను బానిసత్వము లోనికి దూరముగా ఎత్తికొనిపోవుచున్నట్లు ఊహల్లో చిత్రించుకొనుట" అని అర్థము.[2] ఈ పదము గూర్చి ఏ. టి రాబర్ట్‌సన్ ఇలా చెప్పాడు. "సంబంధిత క్రియా పదము అరుదు, అది ఇచ్చట గతకాలమందలి రచయితల రచనలలో మాత్రమే కనబడుచున్నది. ఈ పదమును హెలియోడోరస్, ఒకడు మరొకని కుమార్తెను దొంగతనముగా ఎత్తికొనిపోవు సందర్భములో (అపహరించుకొనిపోవుట) ప్రయోగించుచున్నాడు; ఒక ఇంటిని దోపిడీ చేయు సందర్భములో, అరిస్టెయ్‌నెటస్ వాడుచున్నాడు; ఒక పని మనిషిని మరులుగొలుపు సందర్భములో, నిసెటాస్ ఉపయోగించుచున్నాడు."[3]

కొలొస్సయులు, అంధకారము యొక్క అధికారము మరియు బానిసత్వములో నుండి వెలుపలికి తీసికొనిరాబడ్డారు (1:13), అనగా వారికి పాపాంధకారములో నుండి విడుదల కలిగింపబడినదని అర్థము. వారు తిరిగి పాపమను బానిసత్వము లోనికి కొనిపోబడుట ద్వారా దోపిడీ చేయబడకూడదని పౌలు వారికి తెలియజెప్పుచుండెను. వారి పూర్వపు విధానములలోనికి మరలా మభ్యపెట్టబడకూడదని లేదా తప్పుడు బోధలకు సంబంధించిన క్రొత్త మూలముల లోనికి చెరగా పట్టబడి కొనిపోబడకూడదని ఆయన ఆశించాడు. అబద్ధ బోధకులు వారిని యేసు బోధల నుండి దూరముగా మరులుగొల్పకుండుటకు వారిని నిరోధించునట్లు అప్రమత్తులై వారు తమ్మునుతాము కాపాడుకొనుచుండవలెను.

పౌలు **తత్త్వశాస్త్రము**నకు (*philosophia*), "జ్ఞానముపై ఎక్కువ మక్కువ"కు వ్యతిరేకముగా వారిని హెచ్చరించాడు, ఈ గ్రీకు పదము క్రొత్త నిబంధనలో ఇచ్చట మాత్రమే కనిపిస్తుంది. తత్త్వశాస్త్రము ఎల్లప్పుడు చెడ్డదని పౌలు చెప్పుట లేదు. గ్రీకులో, సత్యమును కనుగొనవలెనని లేదా జ్ఞానముపై గల ఎక్కువ మక్కువనుబట్టి జ్ఞానము సంపాదించుకొనవలెనని మానవుడు పడు ఉత్తమమైన వివేచనాత్మక ప్రయాసములను ఈ పదము సూచించినది. అది మొదట ఒక ఘనమైన భావముతో వాడబడినది. ప్రగల్భాలు పలుకుచు తమ్మునుతాము జ్ఞానముగలవారని పిలుచుకొనుటకు బదులుగా, అదివరకే పరిపూర్ణమైన జ్ఞానము కలిగియున్నారన్నట్లుగా, గ్రీకులు తమ్మునుతాము జ్ఞానమును ప్రేమించువారని సామాన్యంగా సంబోధించుకొన్నారు.

క్లెమెంట్ ఆఫ్ అలెగ్జాండ్రియా (అలెగ్జాండ్రియాకు చెందిన క్లెమెంట్) వంటి ఆది

రచయితలు, తత్వశాస్త్రమంతా తప్పు అని పౌలు ఖండించలేదని వాదించుటకు త్వరపడ్డారు.[4] యథార్థమైన తత్త్వశాస్త్రమును ఫిలో ప్రశంసించాడు, కానీ వారి వాగ్ధాటి నిపుణతలతో సత్యమును వక్రీకరించినవారిని ఆయన బహిరంగంగా నిందించాడు.[5]

తిమోతికి తన లేఖను వ్రాయుచు అతనిని, "అపవిత్రమైన వట్టి మాటలకును, 'జ్ఞానమని' అబద్ధముగా చెప్పబడిన విపరీత వాదములకును" వ్యతిరేకముగా పౌలు హెచ్చరించాడు (1 తిమోతి 6:20). కొలొస్సయుల మానవ జ్ఞానముపై ఆధారపడిన బోధలను అనుసరించుటకు బదులుగా, క్రీస్తు జ్ఞానమును లక్ష్యపెట్టవలెనని ఆయన వారిని ప్రోత్సాహించాడు. తత్త్వశాస్త్రమును ఆయన మొత్తంగా ఖండించలేదు, కానీ క్రీస్తు ఉపదేశములకు వ్యతిరేకముగా ఉండిన ఏ తత్వశాస్త్రమునైనా బోధనైనా ఖచ్చితంగా ఖండించాడు. ఆ రోజుల్లోని తత్వశాస్త్రము, అన్యమతారాధికుల మధ్యనైతేనేమి యూదా పండితుల నడుమనైతేనేమి ప్రబలి యుండినది, దేవుని గూర్చిన సిద్ధాంతములకును విశాలవిశ్వదృక్పథములకును సంబంధించినదై యుండినది, వీటిలో అనేకము క్రైస్తవ బోధలకు విరుద్ధముగా నుండినవి. తత్వశాస్త్రవేత్తలు విశ్వాసమును విధ్వంసము చేయుచుండిన సిద్ధాంతములను వినిపించుచుండిరి.

ఎపిక్యూరీయుల మరియు స్తోయికుల "తత్వశాస్త్రవేత్తలు" పౌలును ఏథెన్సులోని సంతవీధిలోను అరేయొపగు సభలోను ఎదిరించారు (అపొస్తలుల కార్యములు 17:18, 19). వారి ఆలోచనాధోరణిని వీరు దైవికమైన ప్రత్యక్షతను బదులుగా మానవ హేతువాదముపై ఆధారం చేసికొన్నారు.

### "నిరర్థకమైన మోసము" (2:8)

ఇచ్చటి "తత్వశాస్త్రము," **నిరర్థకమైన మోసముతో**[6] (*kenēapatē*) అతి సమీపముగా ముడిపడియున్నది. గ్రీకులో, *philosophia* మరియు *apatē* కు ముందు ఒకే ఒక్క ఉపపదము (article) ఉన్నది. విభక్త్యర్థకమైన ఉపసర్గము (preposition) ఈ రెండింటిలో దేనికినీ ముందుగా లేదు. గనుక ఈ పదజాలము "పనికిమాలిన మానవ సృజనము యొక్క ఊహాకల్పిత తత్వశాస్త్రము" అని లేదా "తత్వశాస్త్రము, అది నిరర్థకమైన మోసమే" అని అనువదింపబడవచ్చును.

వివేకవంతమైనదై యుండి తప్పుదోవను పట్టించుచుండిన ఊహాకల్పితమును పౌలు ఖండించుచుండెను, ఏలయనగా అది మోసపుచ్చుచున్నట్టి విలువ లేనిదై, అబద్ధమే అయినా ఆకర్షణీయముగా నుండిన మానవ హేతువాదము మీద కట్టబడినదిదై యుండినది. ఇటువంటి తత్వశాస్త్రములో సత్యము, అంతరంగ అధికారము, నిరీక్షణ, మరియు ఆధ్యాత్మిక జీవము శూన్యమే. అది మోసకరమైనదై యుండినది ఏలయనగా, దాని ఆకర్షణ దాని నిరర్థకతను, విధ్వంసక స్వభావమును కప్పివేయుచుండినది. గనుక సహోదరులు క్రీస్తునందున్న యథార్థమైన జ్ఞానము మరియు జీవము నుండి వైదొలగి త్రోవలో వెళ్లకూడదని పౌలు వారిని హెచ్చరించుచుండెను.

తత్వశాస్త్రవేత్తలు, వారి జ్ఞానాన్వేషణలో, మానవ హేతువాదము మీద ఆధారపడ్డారు, దైవికమైన ప్రత్యక్షతపై కాదు. ఇటువంటి పోకటలలో సమస్య ఏమై యుండినదో పౌలు వివరించాడు: "దేవుని జ్ఞానానుసారముగా లోకము తన జ్ఞానముచేత దేవునిని ఎరుగకుండినందున, సువార్త ప్రకటనయను వెఱ్ఱితనము చేత నమ్మువారిని రక్షించుట

దేవుని దయాపూర్వక సంకల్పమాయెను" (1 కొరింథీయులకు 1:21). అబద్ధ బోధకులు సత్యమును కలుషితము చేయుట ద్వారా ప్రజలను పెడదోవపట్టించుదురు. పొరపాటు, ఒక ప్రక్క దానిని ఆకర్షణీయముగా చేయుచు మరొక ప్రక్క దానిలో దాగియున్న అబద్ధమునకు ముసుగు కప్పుటకు చాలినంత సత్యమును సర్వసాధారణంగా కలిగియుంటుంది. కొన్ని అబద్ధ సిద్ధాంతములు సరిగ్గా వాటిని అపాయకరమైనవిగాను అధోగతికలుగజేయునవిగాను చేయుటకు సరిపడు పొరపాటు కలిగియుండును.

యేసు తన శిష్యులకు, ఆ సమయంలో పరిశుద్ధాత్మ చేత సర్వసత్యములోనికి నడిపింపబడుచుండినవారికి (యోహాను 1:17) సత్యమును అనుగ్రహించాడు (యోహాను 16:13). యేసు ఉపదేశములను ఊహాకల్పితమైన తత్వశాస్త్రములతో పోల్చుకొనుటకు బదులుగా, క్రైస్తవులు దేవుని వాక్యమును అత్యంత శ్రద్ధాభక్తులతోను వినయముతోను అధ్యయనము చేయవలయును. దేవుని సందేశమును అర్థంచేసికొనవలెనని మనము చేయు చిత్తశుద్ధితో కూడిన ప్రయాసములలో, నిర్హేతుకమైన పూర్వాభిప్రాయము లేకుండా ఉండుటకు మనము ప్రయత్నించవలెను. దేవుని వాక్యమునకు మానవ ఆలోచనను అన్వయించునట్లు ప్రయత్నించుటకు బదులుగా, మనము దేవుని జ్ఞానం కొరకు వెదకుచుండవలెను.

**"మనుష్యుల పారంపార్యాచారమును అనుసరించుచు" (2:8)**

**పారంపర్యాచారము** (*paradosis*) అనగా, "ఒకరి నుండి మరొకరికి ప్రాప్తింపజేయబడినది/సంక్రమింపజేయబడినది/అందజేయబడినది" అని అర్థము, ఉదా॥ ఉపదేశములు మరియు అభ్యాసములు, ఒక సాంప్రదాయము, అది మంచిదై యుండవచ్చును లేదా చెడ్డదై యుండవచ్చును, ఈ విషయము దానిని అందజేసిన మూలముపై ఆధారపడి యుంటుంది. ఒక ఉపదేశము ప్రేరేపింపబడిన ఒక ఉపదేశకుని ద్వారా దేవుని నుండి ప్రాప్తింపజేయబడినదైనట్లయితే, అది మంచిదే; దాని మూలము ఒక వ్యక్తి అయియున్నట్లయితే, అది చెడ్డదే యుండగలదు. దేవుని బోధనలను వ్యతిరేకించునదేదైనను, అది తిరస్కరింపబడవలసినదే.

ఆయన వారికి అప్పగించిన సాంప్రదాయములను వారు చక్కగా గైకొనుచుండినందునుబట్టి పౌలు కొరింథీయులను 1 కొరింథీయులకు 11:2లో ప్రశంసించుచున్నాడు. సాంప్రదాయములను పాటించని సహోదరుని వారు దూరంచేయవలెనని ఆయన థెస్సలొనీకయులను మందలించాడు (2 థెస్సలొనీకయులకు 3:6) మరియు ఆయన వారికి బోధించిన సాంప్రదాయములను జాగ్రత్తగా పాటించవలెననియు వారిని హెచ్చరించాడు (2 థెస్సలొనీకయులకు 2:15). ఈ సాంప్రదాయములు మంచివై యుండినవి, ఏలయనగా అవి దేవుని నుండి ప్రాప్తింపబడినవి.

దేవుని సాంప్రదాయములతో ఘర్షణ పడుచుండు యూదీయ, అన్యమతారాధికుల, మరియు మానవుల చేత కల్పింపబడిన ఇతరమైనదేదైనను అట్టివి తిరస్కరింపబడవలసిన సాంప్రదాయములై యున్నవి. యూదుల పెద్దలైనవారు పాటించుచుండిన సాంప్రదాయములను యేసు ఉల్లంఘించినందుకు యూదులు ఆయనను గద్దించారు. కానీ వారి సాంప్రదాయములే దేవుని ఆజ్ఞలను అతిక్రమించుచు వాటిని నిరర్థకముచేయుచున్నవని యేసు వారికి తెలియజెప్పుచు సమాధానమిచ్చాడు (మత్తయి 15:2–6; మార్కు 7:3–13). దేవుని ఆరాధించు విషయములో

మానవుల ఆజ్ఞలు వ్యర్థములై యున్నవి (మార్కు 7:7). యూదీయ సాంప్రదాయములను పాటించుటలో పౌలు అమితోత్సాహియై యుండెను (గలతీయులకు 1:14). రోమా సామ్రాజ్య తూర్పు విభాగంలో చెదరిపోయిన వారి గూర్చి ప్రస్తావించుచుండిన సందర్భములో పేతురు పితరుల సాంప్రదాయములను పేర్కొన్నాడు (1 పేతురు 1:1, 18). ఈ సాంప్రాదాయములు ప్రజలను దేవునితో సమాధానపరచబడినవారిగా చేయజాలకపోయినవి.

కొలొస్సయులు మానవుల సాంప్రదాయముల వలన యేసుక్రీస్తు నందలి విశ్వాసము నుండి కొట్టుకొనిపోకూడదని పౌలు వారిని హెచ్చరించాడు. ఆయన తన శిష్యులకు ఏ యే సంగతులనైతే ఆజ్ఞాపించాడో వాటన్నిటిని గైకొనవలెనని తన శిష్యులు బాప్తిస్మమిచ్చువారికి వారు బోధించవలెనని యేసు తన శిష్యులకు అవసరమైన ఆదేశములను జారీచేసాడు (మత్తయి 28:20). ఇతరమైన ఏ బోధలైనను మరియు ఆజ్ఞలైనను మానవుని నుండి వచ్చును, యేసుక్రీస్తు నుండి కాదు. ఇటువంటి ఆజ్ఞలు తిరస్కరింపబడవలసినదే (తీతు 1:14).

"ఏ అధికారము వలన నీవు ఈ కార్యములు చేయుచున్నావు 'ఈ అధికారమెవడు నీకిచ్చెనని' ప్రధాన యాజకులు మరియు శాస్త్రులు యేసును ప్రశ్నించారు?" (మత్తయి 21:23). దీనికి సమాధానంగా, యోహాను ఇచ్చిన బాప్తిస్మము "పరలోకము నుండి కలిగినదా, లేక మనుష్యుల నుండి కలిగినదా?" అంటూ, యేసు వారిని బదులు ప్రశ్నించాడు (మత్తయి 21:25). యేసు చిత్తమును నిర్ధరించుటకు చేయబడుచుండు ప్రయత్నములలో, మనము ఒక అభ్యాసమునకు: "అధికారము ఎవరిచ్చారు?"; మరియు "ఇది పరలోకము నుండి కలిగినదా లేక మనుష్యుల నుండి కలిగినదా?"

యేసు బోధలు నిర్బంధకమైనవి; మతపరమైన అభ్యాసములు ఆయన ఆజ్ఞ మేరకు పరిమితము చేయబడవలెను. మనుష్యుల నుండి కలిగిన సాంప్రదాయములకు బదులుగా, క్రైస్తవులు యేసు బోధించిన వాటిని మాత్రమే అభ్యసించుచుండవలెను, ఇతరమైన ఏ సిద్ధాంతమునైనను గైకొనకూడదు (1 తిమోతి 1:3; 6:3, 4). మరొక సువార్తను బోధించువారు శాపగ్రస్తులు (గలతీయులకు 1:7, 8). యేసు ఒక ఎంపిక చేసాడు కాబట్టి, క్రైస్తవులు దానిని గౌరవించవలెను. యేసు ఎటువంటి నిర్దిష్టమైన ఎంపికను పేర్కొనని విషయములలో మాత్రమే మనము మనకిష్టమైనది చేయుటకు మనకు స్వాతంత్రమున్నది.

### "ఈ లోకసంబంధమైన మూలపాఠములను అనుసరించి" (2:8)

**ఈ లోకసంబంధమైన మూలపాఠములు** (*stoicheia tou kosmou*), అనగా, ఈ లోకములోని ప్రజల చేత సూత్రీకరింపబడిన క్రైస్తవేతర నియమములకు సంబంధించి కూడా పౌలు హెచ్చరిక చేసాడు. ఈ పదజాలమునకు సంబంధించి ఏదో వాదప్రతివాదం తలెత్తినది, అది 20 వచనంలోను, గలతీయులకు 4:3, 9లో నున్నటువంటి వాద ప్రతివాదమై యున్నది. "మూల పాఠముల" అనునది గ్రీకులో ఒక్క పదమై యున్నది, అది *stoicheia* అను నామవాచక పదము. క్రొత్త నిబంధనలోని ఇతర వాక్యభాగములలో ఈ పదము రెండు విధములుగా ప్రయోగింపబడినది: క్రైస్తవత్వము యొక్క ప్రాథమిక బోధలు (హెబ్రీయులకు 5:12) మరియు పదార్థము యొక్క భూతములు (2 పేతురు 3:10, 12). ఈ పదములు ఏ పదార్థమునకు సంబంధించిన ప్రాథమిక అంశముల (భూతములు) గూర్చిన అర్థమునైనా ఇవ్వవచ్చును, ఉదా॥ అక్షరమాల లోని అక్షరములు.

“ఈ లోకసంబంధమైన మూల పాఠములు” అను పదజాలమునకు సంబంధించి నాలుగు బృహత్ సలహాలు చేయబడినవి. (1) విశాల విశ్వములోని దుష్టశక్తులకు సంబంధించిన అంశములని, ఉదా॥ దయ్యములు మరియు దురాత్మలు, లేదా విశ్వామంతటిని నియంత్రించుచుండు దూతలని పౌలు భావించాడు.[7] (2) మానవుల వ్యవహారములను ప్రభావితముచేయు ఖగోళ మూర్తుల గూర్చి ఆయన భావించాడు. నియంత్రించుచుండు ఆత్మలను గ్రీకుల అగ్ని, వాయువు, నేల, మరియు నీళ్లకు అంతగట్టారు. వారు నక్షత్రములతోపాటు విశ్వములోని ఈ నాలుగు భూతలముల ఆత్మలను ఆరాధించారు. (3) క్రైస్తవేతర ఆలోచనాపరులు విశ్వమంతటి మూలము మరియు దానిలో నున్న సమస్తము గూర్చి, జీవితమునకు గల అర్థముతో సహా, కలిగియుండిన విశ్వదృక్పథమును పౌలు ప్రస్తావించుచుండెను. (4) పౌలు మనస్సులో, ఆధ్యాత్మిక అంతర్దృష్టి శూన్యమైనవారి చేత రూపొందింపబడిన ప్రాథమికమును నిర్బంధకరమునైన నియమములుండినవి. యూదులు మరియు అన్యజనులచేత రూపొందింపబడిన నియమ నిబంధనల పట్ల చూపింపబడుచుండిన విధేయత దేవుని నుండి వచ్చు దీవెనలను సమకూర్చునని విశ్వసింపబడినది.

సూచింపబడిన నాలుగు బృహత్ భావములలో, నాలుగవది అత్యధికంగా మెచ్చుకొనదగినదై యున్నది. “ఈ లోక సంబంధమైన మూలపాఠములు” అని చెప్పుట ద్వారా, పౌలు బహుశా దేవుని ప్రత్యక్షతకు బదులుగా, లౌకిక జ్ఞానము మీద కట్టబడిన ప్రాథమిక బోధ గూర్చి భావించి యుండవచ్చును (1 కొరింథీయులకు 1:20, 21). వెనువెంట నున్న సందర్భము ఈ పదజాలమును స్పష్టము చేయుటలేదు కాబట్టి, కొలొస్సయులకు 2:14, 16, 18, 21–23లో దీని అర్థము అటుతరువాత దొరకుతుంది. ఈ వచనాల్లో పౌలు ధర్మశాస్త్రము గూర్చియు యూదీయ మరియు అన్యమతారాధికుల సాంప్రదాయముల గూర్చియు ఆందోళన చెందుచున్నవాడై యుండెను. క్రొత్త నిబంధనకు ధర్మశాస్త్రము కేవలము ఒక నాందియై యుండినది (గలతీయులకు 3:24, 25), అది జీవితమునకు గల ఉన్నతమైన ఆధ్యాత్మిక అర్థమును బయలుపరచినది. యేసు క్రీస్తు బోధలతో పోల్చిచూచినట్లయితే, అన్యజనుల పరిజ్ఞానములు ఎందుకూ పనికిరానివై యుండినవి. గనుక పౌలు జీవితమునకు గల ఉన్నతమైన మార్గమును నివేదించుచు దేవునితో వ్యక్తిగతముగా కలిగియుండగల సంబంధము గూర్చి బోధించాడు. క్రైస్తవుడు యూదీయ లేదా అన్యమతారాధికుల జీవిత విధానములను అనుసరించుచు జీవించగోరుట, ఒక విశ్వవిద్యాలయమును విడిచిపెట్టి తిరిగి ప్రాథమిక పాఠశాల స్థాయికి వెళ్లినట్లుంటుంది. యేసు ఉపదేశించిన ఉన్నతమైన ఉపదేశములకు బదులుగా, ఆధ్యాత్మికముగా విద్యావిహీనమైనవి, పిల్లతనమునకు సంబంధించినవి, సరైన సమాచారమునివ్వనివైన ఉపదేశములను అనుకరించుటకు వ్యతిరేకముగా పౌలు హెచ్చరించుచుండెను.

**“ఆయనను (క్రీస్తును) అనుసరింపక” (2:8)**

యేసును మాత్రమే వెంబడించవలసిన అవసరమునకు గల ప్రాథమికమైన పని ప్రారంభించాడు, “బుద్ధి జ్ఞానములు సర్వసంపదలు” క్రీస్తు నందే గుప్తములై యున్నవని వ్రాసాడు (2:3). 8వ వచనంలో వ్యతిరేకార్థక విషయమును తెలియజెప్పాడు. కొలొస్సయులు మానవ జ్ఞానము మరియు అభ్యాసములను అనుసరించుటకు బదులుగా యేసుకు

లోబడవలెనని ఆయన వారిని ప్రోత్సాహించాడు. వారు ఎంపిక చేసికొను అవకాశముండినది. వారు యేసునైనా వెంబడించవచ్చును లేదా మోసకరమైన తత్వశాస్త్రమును, మానవ కల్పిత సాంప్రదాయములను, క్రీస్తు నుండి కలుగనందున పరిపక్వముకానివగు ఊహాకల్పితములను అనుకరించుచు జీవించవచ్చును. వారు వీటన్నిటి ప్రకారము జీవించినట్లయితే, క్రీస్తు యెడల వారికుండిన ప్రభుభక్తిని మానివేయుదురు గనుక వారు చెరపట్టబడినవారై, దేవుని నుండి కలుగు ఆశీర్వాదములు అపహరింపబడినవారౌదురు. సరైన ఎంపిక ఒకే ఒక్కటున్నదని పౌలు ఉద్ఘాటించి చెప్పాడు – మనుష్యుల చేత కల్పింపబడిన ఏ అభ్యాసమునైనను అనుకరించుటకు బదులుగా క్రీస్తునే వెంబడించవలెను. క్రీస్తు నుండి కలుగని సూత్రములను, బోధలను, మరియు అభ్యాసములను అనుసరించుటకు దేవుని నుండి ఎవరికిని అధికారమియ్యబడలేదు.

## శరీరముగా క్రీస్తునందున్న దేవత్వము (2:9)

**[9]"ఏలయనగా దేవత్వము యొక్క సర్వపరిపూర్ణత శరీరముగా క్రీస్తునందు నివసించుచున్నది.**

**"ఏలయనగా దేవత్వము యొక్క సర్వపరిపూర్ణత శరీరముగా క్రీస్తునందు నివసించుచున్నది" (2:9)**

1:15–19 మరియు 2:3లో పరిచయము చేయబడిన ప్రకటనలకు 8వ మరియు 9వ వచనములు అదనపు బలమును చేకూర్చుచున్నవి. కొలొస్సయులు వారి ఆలోచనా విధానాన్ని యేసు బోధలకు సరిపడునట్లు కట్టుదిట్టం చేసికొనుటకు గల ప్రాముఖ్యతను కొలొస్సయులు అర్థంచేసికొనుట గూర్చి రూఢిపర్చుకొనవలెనని పౌలు ఆశించాడు.

ఏలయనగా అను పదమును వాడుట ద్వారా, 9వ వచనంలోని **దేవత్వము యొక్క సర్వపరిపూర్ణతను** దానికి ముందర నున్న పదజాలముతో, "ఆయనను (క్రీస్తును) అనుసరింపక" అను పదములతో పౌలు ముడిపెట్టాడు. మానవుల బోధలకు బదులుగా, యేసునే వెంబడించుటకు గల హేతువు, యేసు ఎవరై యున్నారో అను విషయముపై ఆధారపడి యున్నది. యేసు దేవత్వమై యున్నట్లయితే, దేవత్వము యొక్క సకల స్వాభావిక లక్షణములు కలిగియున్నట్లయితే, ఆయన బోధించిన ప్రతి ఉపదేశము సత్యమైనదియు అధికార సహితమునై యున్నది. దేవుడు అబద్ధమాడడు (హెబ్రీయులకు 6:18), గనుక ఆయన బోధలు సత్యమైనవై యున్నవి. యేసు బయలుపరచిన సత్యముతో సామరస్యములేనిదై యుండు ఉపదేశమేదైనను, అది అబద్ధ బోధయే ఔతుంది (1 యోహాను 2:21) మరియు అది యేసు అధికార ఆలంబనము లేనిదే.

1:19లో పేర్కొనబడిన "పరిపూర్ణత" ఈ వచములో పేర్కొనబడిన పరిపూర్ణత వంటిదే కాదు. సర్వ సంపూర్ణత "నివసించునట్లు" (*katoikeō*) దేవుడు చేసాడని పౌలు అక్కడ చెప్పుచున్నాడు. 1:19లో "నివసించునట్లు" అని అనువదింపబడిన ఈ నిర్ణీతంకాని, అంతములేదను అర్థమును సూచించు పదము, చర్చింపబడుచున్న సంపూర్ణత ఎల్లప్పుడు యేసునందు నివసింపలేదు, కానీ కాలములో ఏదో ఒక సందర్భములో "నివసించుట" జరిగినదని తెలియజెప్పుచున్నది. యేసు శరీరధారి కాకమునుపు, ఆయన మానవాళి రక్షకుడుగా అసంపూర్ణుడై యుండెను. ఆయన సిలువ మరణము ద్వారా పాపప్రాయశ్చిత్తార్థము

అవసరమై యుండిన బల్యర్పణ నెరవేర్చవలసిన సకల అవసరతలను ఆయన సంపూర్ణంగా నెరవేర్చాడు (హెబ్రీయులకు 5:8, 9). ఆయన తన జీవితము, బోధలు మరియు మరణము ద్వారా, మన ఆధ్యాత్మిక అవసరములను తీర్చుటనుబట్టి, ఆయన మానవాళి రక్షకుడుగా సంపూర్ణుడయ్యాడు. గనుక సర్వపరిపూర్ణత ఆయనయందు నివసించునట్లు ఇది సాధ్యం చేసినది.

2:9లో యేసునందు "దేవత్వము యొక్క సర్వపరిపూర్ణత" గూర్చి పౌలు చేర్చించుచుండెను. ఆయన ఈ లోకమునకు వచ్చినప్పుడు, రక్తమాంసములు గల శరీరమును ధరించు నిమిత్తము తనను తాను పరలోక సంబంధమైన శరీరమునకు విహీనం చేసికొన్నాడు; కానీ ఆయన ఉపస్థితి, ఆయన మూర్తిమంతము, మారని దేవత్వముగానే నిలిచియుండినది. "ఆయన దేవుని స్వరూపము కలిగినవాడైయుండి, దేవునితో సమానముగా ఉండుట విడిచిపెట్టకూడని భాగ్యమని యెంచుకొనలేదు గాని మనుష్యుల పోలికగా పుట్టి, దాసుని స్వరూపమును ధరించుకొని, తన్నుతానే రిక్తునిగా చేసికొనెను" అని పౌలు చెప్పుచున్నాడు (ఫిలిప్పీయులకు 2:6, 7). యేసు ఇహలోకమందున్నప్పుడు మానవ శరీరము ధరించుటద్వారా, ఆయన దేహముతో నున్న దేవత్వమయ్యాడు. పరలోక సంబంధమైన దేహముతో నున్న దేవత్వముగా లేకుండెను, కానీ ఇహలోక సంబంధమైన దేహముతో నున్న దేవత్వమై యుండెను సరికదా, ఆయన పరలోక సంబంధమైన దేహముతో ఉన్నను, ఇహలోక సంబంధమైన దేహముతో ఉన్నను, ఏ కాలములోనైనా ఆయన దేవత్వమునకు తుక్కువైనవాడై యుండలేదు.

"దేవత్వము" (*theotēs* నుండి వచ్చిన *theotētos*) అను పదము క్రొత్త నిబంధనలో ఇచ్చట మాత్రమే కనిపించుచున్నది. కొన్ని బైబిలు అనువాదములు ఉదా။ (KJV; NKJV) "దైవము" /"దేవత్వము "Godhead" అని ప్రయోగించుట ద్వారా, ఈ పదములో స్వతఃస్సిద్ధముగా నున్న దానిని కూడా తెలియజేయవచ్చును. దేవత్వమైయున్న దాని సర్వసంపూర్ణత – దైవికమైన స్వభావమునకు సంబంధించిన అంగరచన మరియు గుణగణములు – యేసునందు కలదు. యేసు, తండ్రీ మరియు పరిశుద్ధాత్మకు ఎక్కువైనవాడు కాడు, సరికదా తక్కువైనవాడు కూడా కాడు; విశేషంగా, "దేవుడు" అను పదములో చేరియున్నదియు, తెలియజేయునదైన సమస్తమునకు సరిగ్గా సరిపడు పోలికను ఆయన ధరించియున్నాడు. ఈ ఆలోచన హెబ్రీయులకు 1:3లో కూడ వ్రాయబడి యున్నది: "ఆయన దేవుని మహిమ యొక్క తేజస్సును, ఆయన తత్వము యొక్క మూర్తిమంతమునై యున్నాడు."

*Theotēs* అని ఇచ్చట వాడబడిన పదమునకును, *theiotēs* అని రోమీయులకు 1:20లో వ్రాయబడిన పదమునకును మధ్య ఒక ప్రాముఖ్యమైన భేదము ఉన్నట్లున్నది. హెర్బర్ట ఎమ్. కార్సన్ ఇలా వివరిస్తున్నాడు,

> పౌలు అలా వ్రాయడం ద్వారా, దేవుని మహత్యము మరియు శక్తి, సృష్టిలోని మహిమ ప్రకటించుచున్నదని రోమా పత్రికలో [1:20] చెప్పుచున్నాడు. అట్లయినను దేవుడు ఒక వ్యక్తిగా క్రీస్తునందు బయలుపరచబడినట్లుగానే, దేవునిని ఒక వ్యక్తిగా సృష్టి బయలుపర్చునని ఆయన చెప్పుటలేదు. కానీ ఇచ్చట [కొలొస్సయులకు 2:9] దైవికమైన లక్షణములు క్రీస్తునందు బయలుపరచబడినవని మామూలుగా చెప్పుటకు ఆయన ఇష్టపడుటలేదు. దానికి బదులుగా క్రీస్తునందు దేవుని సారంశమే [అంతస్తత్వము] నివసించుచున్నదని ఆయన పట్టుబట్టుచున్నాడు, గనుకనే అగత్యమైయున్న దేవత్వము [Godhead]

> గూర్చిన ఈ అభిప్రాయమును తెలియజెప్పుటకు *theotes* అను పదమును ఆయన ప్రయోగించుచున్నాడు.[8]

దేవత్వము యొక్క సర్వపరిపూర్ణత క్రీస్తునందు **నివసించుచున్నదని** (*katoikeō*) చెప్పుచు, వర్తమాన కాలమును వాడుట ద్వారా, దేవత్వము యేసునందు భూతకాలములో నివసించినదనియు, ఇప్పుడును నివసించుచున్నదనియు, నిరంతరము సంభవించుచుండునది మరియు కొనసాగుచున్న ఒక వాస్తవముగా నివసించుట సాగుచున్నదనియు పౌలు సూచించాడు. ఇహలోకములో ఉన్నప్పుడు ఈ పుడమిపై కాలినడకన నడిచిన ఆ యేసే ఇప్పుడు పరలోకమందున్నాడు, దేవత్వము యొక్క సర్వసంపూర్ణత మరియు శరీరముతో నున్న దేవత్వము ప్రదానము చేయబడినవాడై యున్నాడు. పౌలు చేయుచున్న ప్రకటన తరువాత దినములలో బయలుదేరిన జ్ఞానవాదుల దృష్టికోణమునకు అనగా, ఒక ఆత్మయై/పరిశుద్ధాత్మయై యుండిన క్రీస్తు యొక్క బాప్తిస్మము సమయంలో మానవుడై యుండిన యేసు మీదికి దిగివచ్చాడు, సిలువ మీద ఆయనను విడిచిపెట్టాడను దృక్పథమునకు ఒక సమాధానమును సమకూర్చును.

యేసునందు సంపూర్ణము అనగా, యేసు మాటలాడినప్పుడు మరియు బోధించినప్పుడు, ఆయన దేవుని మనస్సును వ్యక్తము చేసాడు. యేసు ఇలా సెలవిచ్చాడు,

> ఏలయనగా నా అంతట నేనే మాటలాడలేదు; నేను ఏమనవలెనో యేమి మాటలాడవలెనో దానిని గూర్చి నన్ను పంపిన తండ్రియే నాకాజ్ఞ యిచ్చియున్నాడు, మరియు ఆయన ఆజ్ఞ నిత్యజీవమని నేనెరుగుదును గనుక నేను చెప్పు సంగతులను తండ్రి నాతో చెప్పిన ప్రకారము చెప్పుచున్నాననెను (యోహాను 12:49, 50).

తెలియజేయబడవలెనని ఆయన ఆశించినదానంతటిని తండ్రి యేసు ద్వారా బయలుపరచాడు, మానవాళి యొక్క సంపూర్ణ ప్రత్యక్షతకు అయనను సాధనోపాయముగా సద్వినియోగము చేసికొన్నాడు (హెబ్రీయులకు 1:1, 2).

సృష్టింపబడిన విశాల విశ్వము – దాని భారీ పరిమాణము మరియు శక్తిగల ఖగోళ మూర్తులు, మరియు నేలపై జీవముగల అనేక రూపములతో – దేవుని మనస్సు మరియు శక్తి యొక్క గొప్పతనమును ప్రదర్శించుచున్నది (కీర్తనలు 19:1; రోమీయులకు 1:20). ఏదిఏమైనా, యేసు, దేవునిని తెలియపరచాడు (యోహాను 1:18; 14:9) ఏలయనగా ఆయన తండ్రి యొక్క స్వభావమునే స్వతస్సిద్ధముగా కలిగియున్నందునుబట్టి సృష్టి ఆయనను బయలుపరచజాలకపోయినది.

"శరీరముగా" అని పేర్కొన్నందునుబట్టి, పౌలు సంఘము, "క్రీస్తు శరీరము" (*sōma*) అని పిలువబడిన దానిని (కొలొస్సయులకు 1:18) గూర్చి చెప్పుచుండెనని కొందరు అభిప్రాయపడుచున్నారు. ఇచ్చట ఈ అర్థము ఆశించినంతగా పొసగదు. సంఘము క్రీస్తు యొక్క "సంపూర్ణతయై" యున్నదని చెప్పబడనప్పటికిని (ఎఫెసీయులకు 1:23). దేవత్వము యొక్క సంపూర్ణత సంఘములో నివసించదు. పౌలు సంఘము గూర్చి భాగించియుండినట్లయితే, "శరీరముగా" అని వ్రాయుటకు బదులుగా "శరీరములో" అని ఆయన రచించేవాడు.

*Sōma* అను పదము కొలొస్సయులకు 2:17లో అనువదింపబడినట్లు, "పదార్థము" లేక "యథార్థము" గూర్చి పౌలు భావించాడని ఇతరులు వాదించుచున్నారు. అన్నట్లుగానే,

దేవత్వము కలిగియున్న శరీరముగా ఆయన యేసును నివేదించుచుండెను. భౌతిక అవగాహనతో చూచినట్లయితే, ఇది నిజమై యుండదు ఏలయనగా దేవుడు పదార్థము లేని ఆత్మయై యున్నాడు (యోహాను 4:24). యేసు, తన స్వభావములోనే, దేవుడు ఏమైయున్నాడో దానంతటిని మూర్తీభవించియున్నాడని పౌలు భావించియుండును. దేవత్వము గూర్చి నిరాపేక్షమైనది మరియు వాస్తవమైన దాని యావత్తు ఆయనలో నెలకొని యున్నది (హెబ్రీయులకు 1:3).

---

సూచనలు

[1]*Blepete* అను పదము హెచ్చరిక నిచ్చుచున్నదిగా వాడబడవచ్చును (మత్తయి 24:4; మార్కు 4:24; 8:15; 12:38; 13:5, 9, 23, 33; అపొస్తలుల కార్యములు 13:40; గలతీయులకు 5:15; ఫిలిప్పీయులకు 3:2; హెబ్రీయులకు 3:12 చూడుము). [2]Walter Bauer, *A Greek-English Lexicon of the New Testament and Other Early Christian Literature,* 3d ed., rev. and ed. Frederick William Danker (Chicago: University of Chicago Press, 2000), 955. [3]A. T. Robertson, *Paul and the Intellectuals: The Epistle to the Colossians,* rev. and ed. W. C. Strickland (Nashville: Broadman Press, 1959), 77. [4]Clement of Alexandria *Stromata* 1.11; 6.8. [5]Philo *The Posterity and Exile of Cain* 101. [6]"మోసకరమైన" అని అర్థమిచ్చునట్లు అనువదింపబడిన గ్రీకు పదము మత్తయి 13:22; మార్కు 4:19; ఎఫెసీయులకు 4:22; 2 థెస్సలొనీకయులకు 2:10; హెబ్రీయులకు 3:13; 2 పేతురు 2:13లో కూడ అగుపించును. [7]David M. Hay, *Colossians,* Abingdon New Testament Commentaries (Nashvillle: Abingdon Press, 2000), 87-88. [8]Herbert M. Carson, *The Epistles of Paul to the Colossians and Philemon: An Introduction and Commentary,* The Tyndale New Testament Commentaries (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1960), 63-64.